

గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించనున్నార. జిల్లా గ్రంథాలయం సంస్థ కార్యదర్శి కాకినాడ వారి ఉత్తర్వుల మేరకు ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ నిర్వహించే శాఖ గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని పేరవరం శాఖ గ్రంథాలయంలో కరపత్రం, పోస్టర్ ను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ఇతర ఉపాధ్యాయులు చేతులు మీదుగా గురువారం ఆవిష్కరించారు. విద్యార్థులను, తల్లిదండ్రులను గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతం చేయాలని శాఖ గ్రంథాలయం నిర్వహణ అధికారి శ్రీదేవి నిర్మల కోరారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, చిత్ర లేఖన పోటీలు, క్విజ్ తదితర పోటీలు నిర్వహిస్తామన్నారు.

రాజోలు.. దారుణంగా దారులు..

- జెడ్ మలుపులో ఆక్రమణలు
- సన్నగిల్లుతున్న జాతీయ రహదారి
- ఆక్రమణలు తొలగించాలని ప్రజల డిమాండ్

ప్రజాశక్తి - రాజోలు

రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత చైతన్యవంతమైన నియోజకవర్గం రాజోలు. ఎందరో రాజకీయ ఉద్దండులను, మహా మహా మేధావులను, ప్రముఖులను బాహ్య ప్రపంచానికి పరిచయం చేసిన గడ్డ ఇది.. అలాంటి నియోజకవర్గ కేంద్రమైన రాజోలు గ్రామానికి సరైన రహదారి లేకపోవడం దారుణం. పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్న చందాన రాజోలు పరిస్థితి ఉంది. ఉదాహరణకు రాజోలు కనకదుర్గమ్మ గుడి నుంచి బి.సావరం, రాజోలు గ్యాస్ రహదారి, మట్టపర్తి కాలువ గట్టు రహదారులు దారుణంగా ఉన్నాయి. ఈ రహదారుల్లో పెద్ద గుంతలు ప్రయాణానికి అవరోధం గా ఏర్పడుతున్నాయి. ఈ దుస్థితిలో ఉన్న రహదారులపై నిత్యం అవస్థలు పడుతున్నా ప్రజల కష్టాలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. దీంతో ప్రయాణికులు, భారీ వాహనాలు జాతీయ రహదారిని వినియోగించడం.. వీటికి తోడు జాతీయ రహదారిపై రాజోలు పొడవునా ఆక్రమణలు పెరగడం కారణంగా రాజోలులో నలు దిక్కులా నరకయాతన తప్పడం లేదు.

నిత్యం వాహనాలతో రద్దీ

రాజోలు నుంచి తాటిపాక, అమలాపురం, రావులపాలెం కాకినాడ, రాజమండ్రి, వైజాగ్ వెళ్ళే వాహనాలు, అమలాపురం నుండి విజయవాడ, హైదరాబాదు, భీమవరం, పాలకొల్లు వెళ్లే వాహనాలు, వివిధ విద్యా సంస్థల వాహనాలు, ఆటోలు, కారులు, లారీలు ఈ రహదారి నుండే వెళ్లాలి.దీంతో నిత్యం వేల సంఖ్యలో వాహనాల రాకపోకలు ఈ రహదారి గుండా వెళ్తడంతో తరచూ ట్రాఫిక్ సమస్యలు వెంటాడు తున్నాయి. రహదారికి ఆనుకుని వ్యాపారాలు కొనసాగించడం, వ్యాపార దుకాణాల ఎదుట ద్విచక్ర వాహనాల నిలుపుదల చేయడం వంటి వాటితో రహదారి ఇరుకుగా మారి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. దీంతో గంటల తరబడి ట్రాఫిక్ నిలవడంతో ప్రజలు అనుకున్న సమ యానికి గమ్యాని చేరుకోలేపోతున్నారు.రాజోలు జెడ్ మలుపులో జాతీయ రహదారి విస్తీర్ణం 15 అడుగులు కూడా లేకపోవడంతో ప్రతిక్షణం ట్రాఫిక్ సమస్య పరిపాటిగా మారింది.

రాజోలు జెడ్ మలుపులో ట్రాఫిక్

జెడ్ మలుపులో భవనాలను తొలగించాలి

రాజోలు ట్రాఫిక్కు ముఖ్య కారణం రాజోలు జెడ్ మలుపు ఈ మలుపులో రహదారి కి అడ్డగా భవనాలు ఉండటం, వాటిలో వివిధ వ్యాపారాలు కొనసాగించడం, రహదారి వెడల్పు తగ్గడంతో వాహనాలు మలుపులో తిరగడానికి నానా తంటాలు పడాల్సిన పరిస్థితి. రహదారి ఆధునికీకరణలో, రహదారి నిర్మాణంకు స్థల సేకరణ, రహదారికి అడ్డుగా ఉన్నటువంటి వాటిపై జాతీయ రహదారి సిబ్బంది నోటీసులు జారీ చేసి కట్టడాలను తొలగిస్తారు. ఆఖరుకు రహదారి విస్తరణ కు అడ్డుగా నివాస గృహాలు, దేవాలయాలు, ఆఖరికి పాఠశాలలను సైతం తొలగించే సిబ్బంది రాజోలు లో ఎళ్ల తరబడి ఉన్న పాతకాలపు భవనాలను తొలగించడానికి ముందుకు రాకపోవడం దారుణం, తక్షణమే రహదారి ఆక్రమణలు తొలగించి, రహదారి ఆధునికీకరణ పనులు చేపట్టి రహదారి విస్తీర్ణం పెంచాలని వాహనదారులు కోరుతున్నారు.

విలువైన ఆస్తులు పోకూడదని

రాజోలులో మేజర్ సమస్య ట్రాఫిక్ ఇది ఎళ్ల తరబడి వేధిస్తున్న సమస్య. అయినప్పటికీ ఎంతమంది పాలకులు మారినా ఈ సమస్య ను పట్టించు కోరు.ఎందుకంటే ఈ రహదారి కి సానుకుని ఉన్న భవన సముదాయాలు, ఆస్తులు రాజోలు పట్టణంలో ఒక సంపన్న సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఆస్తులు కావడంతో,ఆ వ్యక్తి న్యాయ వ్యవస్థ పై పట్టున్న వ్యక్తి కావడంతో కోర్టులు, కేసులు అని భయపెడుతూ వాళ్ల ఆస్తులను కాపాడుకుం టున్నారు. అదే పేద వర్గానికి చెందిన వ్యక్తుల ఆస్తులు అయితే అధికారులు ఎప్పుడో వాటిని తొలగించేవారు.వీటిపై ఎలాంటి నిర్ణయం తీసుకున్నా సదరు వ్యక్తి నుండి కోర్టు ద్వారా నోటీసులు వస్తాయనే భయంతో పాలకులు, అధికారులు వీటి జోలికి పోవడం లేదని రాజోలు గ్రామంలో ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటారు.

అర్జీల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

ప్రజా దర్బార్‌లో మంత్రి సుభాష్

ప్రజాశక్తి - రామచంద్రపురం

ప్రతి అర్జీని పరిశీలించి, ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. గురువారం టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు మంత్రికి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాదర్బార్లో వచ్చిన ప్రతి అర్జీను పరిశీలించి తక్షణమే సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా నియోజక వర్గాలతో పాటు రాష్ట్ర కార్యాలయంలో కూడా ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజలు సమస్యలు పరిష్కరి స్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పట్టణ టిడిపి అధ్యక్షు లు ఉండవల్లి శివ, టిడిపి రూరల్ మండలా ధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, పట్టణ ఉపాధ్యక్షులు చందమామ వాసు, కాజులూరు మండల అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి, కె. గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, కూటమి పార్టీ నాయకులు,



అర్జీ దారులతో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రూ.1.25 లక్షల సాయం

రామచంద్రపురం పట్టణంలోని కాకినాడ రోడ్ లో ఒక కళ్యాణ మండపంలో పనిచేస్తూ విద్యుత్ షాక్‌తో యువకుడు బూరెల చైతన్య ఇటీవల మృతి చెందాడు. మృతుని కుటుంబానికి లాడ్జి యజమాని సత్తి వీర వెంకటసత్యనారాయణరెడ్డి రూ.1.25లక్షల సహా యాన్ని అందజేశారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ చేతుల మీదుగా ఈ మొత్తాన్ని అందజేశారు. అంతకుముందు మృతుని కుటుంబానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి కొంత నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. కార్యక్రమంలో కంచు మర్తి బాబురావు కవల నానాజీ తదితరులు పాల్గొన్నారు.

నిర్బంధంతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరు

జిల్లా వైసిపి అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

ప్రజాశక్తి - అంబాజీపేట

గృహ నిర్బంధంతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని జిల్లా వైసిపి అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. అంబాజీపేటలో మండల శాఖ అధ్యక్షులు విత్తనాల చంద్రశేఖర్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన వైసిపి నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆస్తులైన మెడికల్ కళాశాలలు ప్రజలకే దక్కాలనేటటు వంటి ప్రతిపక్షం యొక్క వినతి అధికారులకు ఇవ్వడం కుదరదనే విధంగా వైసిపికో-ఆర్డినేటర్‌తో పాటు మాజీ ఎంఎల్ఎ, పార్టీ నేతలను నిర్బంధం చేసిన ప్రభుత్వం తీరును ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణపై ప్రజల పక్షాన పోరాటం చేసే వారిని అణగదొక్కాలనే ఆలోచన ఎంతవరకూ సబబు అని సిఎం చంద్రబాబుని ప్రశ్నిస్తున్నామని ఆయన అన్నారు. ఈసమావేశంలో

సమావేశంలో మాట్లాడుతున జగ్గిరెడ్డి

పి.గన్నవరం నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, నియోజకవర్గం పరిశీలకులు చింతలపాటి శ్రీనివాస్ రాజు, సిఇసి సభ్యురాలు చింతా అనురాధ, పాముల రాజేశ్వరిదేవి, సిఇసి సభ్యులు పికె.రావ్, రాష్ట్ర నాయకులు కర్రి నాగిరెడ్డి, వి.తాతాజీ, కె.కోటబాబు, విలసిత మంగతాయారు, ఎంఎం.శెట్టి, చేట్ల రామారావు, డి.సత్యమోహన్, వి.రాధాకృష్ణ, అబాక హుస్సేన్, ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరావు, జడ్‌పిటిసి బూడిద వరలక్ష్మి, నాలుగు మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

స్థానిక సచివాలయంలో రెవెన్యూ ఆధ్వర్యంలో జాయింట్ ఎల్ పి ఎం లకు సంబంధించి గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో సహాయ సంచాలకులు, సర్వే, భూ రికార్డులు, ముమ్మిడివరం కార్యాలయ సర్వే ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్‌డిఒ కార్యాలయం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే ఎన్. శ్రీనివాస్, స్థానిక మండల సర్వేయర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ జాయింట్ ఎల్‌పిఎంలు ఉన్నట్లయితే రైతులు వెంటనే సబ్ డివిజన్ చేయించుకోవాలని దీని గడువు డిసెంబర్ నెలాఖరుతో ముగిస్తుందన్నారు. ఎల్‌పిఎంలు విషయమై రూ.50 దరఖాస్తుకు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. దీని ద్వారా రైతులు అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ వంటి ప్రభుత్వ పథకాలు పొందేందుకు అర్హులు అన్నారు. దీనిపై రైతుల స్పందించడం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్, విఆర్ఒ సత్యనారాయణ, గ్రామ సర్వేయర్ శ్రీహరి, ఎంపిటిసి శీలం భాస్కరరావు, రైతులు, పలువురు నాయకులు, పాల్గొన్నారు.

గ్రామసభలో మాట్లాడుతున్న రెవెన్యూశాఖ అధికారులు

వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పర్సనల్ అని కమ్యూనిటీ హైజిన్ స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్.రామకృష్ణ మాట్లాడుతూ ఆరోగ్య పరంగా వ్యక్తిగత పరిశుభ్రతను ప్రతి విద్యార్థి అలవాటు చేసుకోవాలన్నారు. పరిశుభ్రత కారణగా వ్యాధుల దూరంగా ఉంటూ ఆరోగ్యంగా జీవించవచ్చని వివరించారు. ఈ అలవాట్ల ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందుతామన్నారు. కార్యక్రమం లో అధ్యా పకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

150 మందికి కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండల కేంద్రం ఆత్రేయ పురంలో 150 మందికి ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు గురువారం నిర్వహించారు. అడాప్ట్ ఎ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ సౌజన్య ంతో కిమ్స్ అమలాపురం, మెడ్ యునైటెడ్ ఆసుపత్రుల నిర్వాహకుడు సురేష్ ఆధ్వర్యంలో గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మండపంలో కేన్సర్ స్క్రీనింగ్, అవగాహనా శిబిరాన్ని రెండవ రోజు నిర్వహిం చారు. డాక్టర్ దీప్తి ఎండి మెడికల్ ఆంకాలజిస్ట్, డాక్టర్ అమృత ఎండి రేడియేషన్ అంకాలజిస్ట్, డాక్టర్ స్వామి క్లినికల్ ఎఐ రీసెర్చ్ వారి ఆధ్వర్యంలో గొంతు, ఊపిరి తిత్తులు, రొమ్ము, సర్వైకల్, ప్రోస్టేట్ కేన్సర్లకు సంబంధించి 150 మందికి స్క్రీనింగ్ చేశారు.

అధిక పాల దిగుబడి కోసం కృషి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఆధునిక శాస్త్రీయ పశువైద్య పద్ధతులను అవలంబించి పశుపోషకులు అధిక పాల దిగు బడులు సాధించేందుకు కృషి చేయాలని కాకినాడ పశు సంవర్ధక శాఖ ఎగ్జిక్యూటివ్ పశువైద్యుడు కె. కాంతారావు అన్నారు గురువారం మండల పరిధిలోని మెర్లపాలెం గ్రామంలో రాష్ట్రీయ గోకుల మిషన్ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మెర్ల రాము ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహనా సదస్సులో పశు గణాభివద్ధి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ కాంతారావు మాట్లాడుతూ పశు వైద్యాధి కారుల సలహాలు సూచనలు పాటిస్తూ పశు పోష కులు ఆధునిక వైద్య విధానాలు అవలంబిస్తే పాడి పరిశ్రమ మరింత అభివద్ధి సాధిస్తుందని అన్నారు. జీవిత కాలంలో గేదెలు 12 సంవత్సరాల పాటు, ఆవులు 15 సంవత్సరాలు పాటు పాల ఉత్పత్తిని అందిస్తాయని అన్నారు. అలాగే హైబ్రిడ్ కనెక్షన్

మాట్లాడుతున్న పశుసంవర్ధక శాఖ ఎగ్జిక్యూటివ్

విధానం ద్వారా పశువులకు ఆడ పశువులు జన్మించే అవకాశం ఉందని తద్వారా పాడి పరిశ్రమ మరింత అభివృద్ధికి దోహదపడుతుందని పశు పోషకులుకు అవగాహన కల్పించారు. పశు వైద్య శిబిరంలో భాగంగా ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పశు వైద్యులు ఉమా మహేశ్వర రెడ్డి, కళ్యాణి, వి.ప్రసాద్, ఎం.రమాచౌదరి, గ్రామ సచివాలయ పశు వైద్యాధికారి గోపాలకృష్ణ, పశువైద్య సిబ్బంది, టిడిపి నాయకులు మల్లవరపు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సచివాలయాల్లో సదరం స్లాట్ బుకింగ్

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

వికలాంగులకు వారి వైకల్య నిర్ధారణకు ఈనెల 14వ తేదీ శుక్రవారం నుంచి గ్రామ, వార్డు సచివాలయాల్లో సదరం స్లాట్ బుకింగ్ ప్రారం భించనున్నట్టు ఎంపిడిఒ డి.కృష్ణ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సెకండరీ హెల్త్ డైరెక్టర్ చక్రధర్ ఆదేశాల మేరకు నవంబర్, డిసెంబర్ -2025 రెండు నెలలకు సదరం స్లాట్ బుకింగ్ నిమిత్తం తమ దగ్గరలోని గ్రామ వార్డు,సచివా లయాలలో అర్హులు బుక్ చేసు కోవచ్చున్నారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రులలో

విలేకరులతో మాట్లాడుతున్న ఎంపిడిఒ కె.కృష్ణ

మంగళవారం శారీరక, మానసిక, బధిరులు, దృష్టి వైకల్యం ఉన్నవారికి, ఏరియా ఆసుపత్రుల్లో శారీరక, దృష్టి వైకల్యం కలిగిన వారికి, సిహెచ్‌సిలలో సోమవారం శారీరక వైకల్యం ఉన్నవారికి సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేందుకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చున్నారు. ఈ అవకాశాన్ని అర్హులు సద్వి నియోగం చేసుకోవాలని ఎంపిడిఒ కృష్ణ కోరారు.

పనిచేసే వారికి టిడిపిలో గుర్తింపు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

కష్టపడి పనిచేసిన కార్యకర్తలను గుర్తించడంలో టిడిపి ముందుంటుందని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యుడు దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక పల్లిపాలెం నందు పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో గురువారం నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, నగర పంచాయతీ పరిధిలోని మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ మరియు బూత్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమా నికి ఎంఎల్ఎ సుబ్బరాజు ముఖ్య అతిథిగా పాల్గొని అధ్యక్ష, కార్యదర్శులతో పాటు కమిటీ సభ్యుల చేత ప్రమా ణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముందు ఎంఎల్ఎ సుబ్బరాజు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల సమిష్టి కృషి ఫలితంగానే పార్టీ అధికారంలో ఉందని, అధికారంలో ఉన్నప్పుడే కార్యకర్తలకు పదవులు దక్కుతాయన్నారు. తాళ్లరేవు మండల అధ్యక్ష, కార్యదర్శులుగా దూళిపూడి బాబి, కట్టా త్రిమూర్తులు, ముమ్మిడివరం అధ్యక్ష, కార్యదర్శులు అర్థాని శ్రీనివాసరావు, చిక్కాల అంజిబాబు,

ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ముమ్మిడివరం ఎంఎల్ఎ సుబ్బరాజు

ఐ.పోలవరం అధ్యక్ష, కార్యదర్శులుగా సాగిరాజు సూరిబాబు రాజు, బొంతు శ్రీరాములు, కాట్రేనికోన అధ్యక్ష, కార్యదర్శులుగా చెల్లి సురేష్, ఇసుక పట్ల శివశంకర్, నగర పంచాయతీ అధ్యక్ష కార్యదర్శులుగా కట్టా సత్తిబాబు, తాడి జానకిరామలతో పాటు క్లస్టర్ 10, యూనిట్ 55 గ్రామ బూత్ 268 మంది చేత ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో చెల్లి వివేకానంద, నాగిడి నాగేశ్వరరావు, గుత్తుల సాయి, చెల్లి అశోక్, గొలకోటి దొరబాబు, మందాల గంగ సూర్యనారాయణ, కాకర్లపూడి రాజేష్, ఆకాశం శ్రీను, దొమ్మేటి రమణకుమార్, తాడి నరసింహ రావు, ఇసుకపట్ల వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'కోటి సంతకాల సేకరణ'

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ వైసిపి కోటి సంతకాలు సేకరణ చేపట్టింది. గురువారం అనాతవరం, సిహెచ్.గున్నే పల్లి, క్రాప చింతలపూడి, పళ్ళ వారి పాలెం, లంక ఆఫ్ ఠానేలంక, కొత్త లంక మరియు అయినా పురం తదితర గ్రామాల్లో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్‌కుమార్, వైసిపి కేంద్ర కార్యవర్గ సభ్యుడు పితాని బాలకృష్ణ పాల్గొని మాట్లాడుతూ కూటమి చేస్తున్న కుట్రలను తిప్పికొట్టడానికే వైసిపి కోటి

ముమ్మిడివరంలో కోటి సంతకాల సేకరణలో వైసిపి శ్రేణులు

సంతకాల సేకరణ చేపట్టిందన్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కాశి ముని కుమారి, నియోజకవర్గ పరిశీల కుడు చెల్లుబోయిన శ్రీనివాస్, జడ్‌పిటిసి సభ్యుడు కుడిపూడి శివ శంకరరావు, పెయ్యల చిట్టిబాబు, కోలా బాబ్జి, మట్టపర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

18న కలెక్టరేట్‌లో జాబ్‌మేళా

ప్రజాశక్తి - అమలాపురం

జోయాలుకాస్ జ్యూవెలరీ నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు భర్తీ చేయుటకై ఈనెల 18న స్థానిక కలెక్టరే ట్లోని వికాస కార్యాల యం నందు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ జోయాలు కాస్ జ్యూవెలరీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ పోస్టుల కోసం భర్తీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ జాబ్ మేళాలో ఫ్రెషర్లు, అను భవం ఉన్న వారు రిక్రూట్‌మెంట్ల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. పట్టణంలో నూతనంగా ప్రారంభించనున్న జోయాలుకాస్ జ్యూవెలరీ బ్రాంచ్ నందు పనిచేసేందుకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు 200 వరకు ఖాళీలు ఉన్నాయన్నారు. డిగ్రీ, లేదా సమా నమైన డిప్లొమా కలిగి ఉండాలన్నారు. పురుషులు, మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చ న్నారు. వాక్-ఇన్ ఇంటర్వ్యూల ద్వారా అభ్య ర్థులను ఎంపిక చేస్తారన్నారు. రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ద్వారా సేల్స్‌ఎగ్జి క్యూటివ్ పోస్టులను భర్తీ చేస్తారన్నారు. విద్యార్హత తదితర ధ్రువ పత్రాలు తప్పనిసరిగా తీసుకురావా లన్నారు. 18న ఉదయం 10 గంటలకు వికాస కార్యా ల యానికి హాజరుకావాలన్నారు ప్రారంభ జీతం రూ.20 వేల నుంచి రూ.32 వేల వరకు ఉంటుందన్నారు. వివరాల కొరకు జోయా లుకాస్ వెబ్‌సైట్ నందు సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు. కార్యక్రమంలో జిఇఒ సేభాష్టియన్, వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మొంథా తుపాను కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవా లని ఆర్‌బికె మాజీ కన్వీనర్ పుట్టా కృష్ణమూర్తి అన్నారు. గురువారం కపిలేశ్వరపురం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైసిపి పాలనలో అప్పటి సిఎం వైఎస్.జగన్ తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే పెట్టుబడి సాయంగా రైతుల ఖాతాల్లో నగదు జమ చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ పాలనలో ఇంతవరకు పరిహారం అందించలేదన్నారు. సమా వేశంలో మండల వైసిపి అధ్యక్షులు గోటం సత్యనారాయణని, మండల వైసిపి అధ్యక్షులు గూటం సత్యనారాయణ, ఎంపిపి సాకా శ్రీనివాస్, జడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, మాజీ ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



గెద్దాడలో స్థల పరిశీలన చేస్తున్న ఆర్‌డిఒ

విద్యుత్ మెటీరియల్ స్టోర్స్ కోసం స్థల పరిశీలన

ప్రజాశక్తి - మామిడికుదురు

నగరం - 1, 2 ,గెద్దాడ గ్రామాలలో ఒఎన్‌జిసి అద్దె స్థలాలలో ఎపి రాష్ట్ర తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ మెటీరియల్ స్టోర్స్, ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ కేంద్రాల ఏర్పాటు కొరకు ప్రాథమిక పరిశీలన చేసినట్లు ఆర్‌డిఒ కె.మాధవి తెలిపారు. గురువారం మండల పరిధిలో నగరం, గెద్దాడ గ్రామాలలో రాష్ట్ర తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులతో కలిసి ఆర్‌డిఒ, తహశీల్దార్, రెవెన్యూ ఇన స్పెక్టర్లు, సర్వేయర్లు స్థల పరిశీలన చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు మెటీరియల్ స్టోర్స్ కొరకు స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్ర మంలో ఎపిఇపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజినీర్ బి.రాజే శ్వరి, తహశీల్దార్ సునీల్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సర్వీస్ రోడ్డు కోసం ఆక్రమణల తొలగింపు

- మడికి కూరగాయల మార్కెట్ నుంచి చొప్పెల్ల లాకుల వరకు

ప్రజాశక్తి - ఆలమూరు

చెముడులంక నాలుగు లైన్ల 216 ఎ జాతీయ రహదారిపై సర్వీసు రోడ్డు మంజూరైన పనులు మొదలు పెట్టేందుకు ఆక్రమణలు తొలగిం పులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. నిజానికి ఈ సర్వీస్ రోడ్డు మడికి కూరగాయల మార్కెట్ నుంచి చొప్పెల్ల లాకుల వరకు సుమారు మూడు కి.మీ మేర మంజూరు కాగా నిర్మించనున్నారు. తొలుత ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు కాంట్రాక్టర్లు మొదలు పెట్టేందుకు రావడం గ్రామస్తులు అడ్డుకోవడం రోజు పరిపాట య్యింది. అయితే ముందుగా ఖాళీ ప్రదేశాలను శుభ్రం చేసి కల్వర్టులు, డ్రెయినేజీ వంటివి నిర్మిస్తూ ముందుకు వెళ్తామని కాంట్రాక్టర్లు తెలుపుతున్నారు. అయితే సమస్య ఉన్న చోట ఉన్నత అధికారులు, స్థానికలతో చర్చలు జరిపి చర్యలు తీసుకుంటారని హైవే సిబ్బంది అంటున్నారు. ఈ రోడ్డు జాతీయ రహదారి మార్జిన్ వైట్ గీత నుంచి 12 మీటర్ల వరకు ఈ సర్వీస్ రోడ్ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే మొత్తం 12 మీటర్లలలో ప్రస్తుత రోడ్డుకు మార్జిన్‌గా మీటరు, ఆ తర్వాత 8.5 మీటర్లు సర్వీస్ రోడ్డు నిర్మిస్తారు. అక్కడ నుంచి మీటర్నర వెడల్పుతో డ్రెయినేజీ నిర్మాణం ఆ తర్వాత మరో మీటరు విద్యు త్తు స్తంభాల ఏర్పాటుకు కేటాయిస్తారు. ఇలా 12 మీటర్ల వెడల్పుతో ఈ సర్వీస్ రోడ్డు ఉంటుంది. వైజాగ్‌కు చెందిన సుధర్మ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ వారికి ఈ సర్వీస్ రోడ్ నిర్మాణ పనులు అప్పగిం చారు. ఆక్రమణల తొలగింపు అనంతరం తొలుత విద్యుత్ లైన్లను మారుస్తారు. ఆ తర్వాత డ్రెయినేజీ నిర్మాణం పనులు చేపడతారు. అయితే గ్రామం వైపు ఈ డ్రెయినేజీ నిర్మాణం రావడంతో వీధిల్లోంచి రోడ్డుపైకి రావడం కష్టంగా ఉంటుంది. అందుకు సం బంధించి ప్రతి రోడ్డుకు ప్రత్యేక ర్యాంప్‌లు ఏర్పా టు చేస్తామని కాంట్రాక్ట్ ప్రతినిధులు తెలుపు తున్నారు.

చెముడులంక పరిధిలోనే ఎక్కువ నష్టం

మొత్తం మూడు కిలోమీటర్ల పొడవులో చెముడులంక గ్రామ పరిధిలోనే అత్యధిక షాపులు, ఇల్లు ఉన్నాయి. అయితే పూర్తిస్థాయిలో భూ సేకరణ చేపట్టినట్లు నేషనల్ హైవే అధికారులు చెప్తుంటే కొందరు గృహ నిర్మాణదారులు తమకు అంత వెడల్పుకు సంబంధి ంచి డబ్బులు ఇవ్వలేదని గొడవ పెడుతున్నారు. చెముడు లంక పాత గ్రామ కంఠం పరిధిలో జాతీయ రహదారికి ఆరున్నర మీటర్లు మాత్రమే స్థలం ఉందని మిగిలిన ఐదున్నర మీటర్లకు నష్టపరిహారం ఇవ్వాలని వారు పట్టుబడుతున్నారు. దీనితోపాటు స్థానికంగా జాతీయ రహదారి దాటి బడుగువా నిలంక వెళ్లడానికి డివైడర్ లేదని దానిని తప్పక ఏర్పాటు చేసి ముందుకు వెళ్లాలని జాతీయ రహదారి అధికారులకు గ్రామస్తులు విజ్ఞప్తి చేసిన మాట విధితమే. పాతికేళ్ల క్రితం రోడ్డు నిర్మాణం అనంతరం ఒక్కొక్కరుగా తాత్కాలిక, పర్మినెంట్ షాపులు, భవనాల నిర్మాణం చేపట్టారు. ఇప్పుడు ఈ సర్వీస్ రోడ్డు నిర్మాణంతో వారందరికీ నష్టం కలగ నుంది. దీనిపై గ్రామస్తుల సలహాలు సూచనల కోసం అవగాహనా సదస్సు నిర్వహించాలని వారు హైవే అధికారులను కోరారు. అయితే ఈ సర్వీస్ రోడ్డు పూర్తిస్థాయిలో నిర్మిస్తే చెముడు లంక గ్రామ రూపురేఖలు మారిపోతాయి.

చెముడులంక శివారులో ఆక్రమణలు తొలగిస్తున్న జెసిబి

వంగలపూడి కుటుంబానికి ఎంఎల్‌సి పరామర్శ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం పంచాయతీ మధుర పేటకు చెందిన ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకుడు వంగలపూడి జార్జి ఇటీవల మతి చెందారు. మృతుని కుటుంబాన్ని గురువారం ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయెల్ పరామర్శించారు. జార్జి చిత్రపటానికి ఎంఎల్‌సి ఇజ్రాయెల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. జార్జి కుమారుడు నరసింహమూర్తి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో ఎంఆర్‌పిఎస్ నాయకులు మంద దుర్గారావు, ఉందుర్తి శ్రీను, ఉందుర్తి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ఆర్‌పిఐ నాయకుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం పంచాయతీ కామరాజుపేటకు చెందిన ఆర్‌పిఐ నాయకుడు దోనిపాటి సూర్యారావు ఇటీవల మృతి చెందారు. సూర్యారావు కుటుంబాన్ని గురువారం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్ పి ఐ) జాతీయ కార్యదర్శి డిబి.లోక్ పరామర్శించారు. సూర్యారావు చిత్రపటానికి లోక్,నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సూర్యరావు కుమారుడు బాబ్జి, కుటుంబ సభ్యులకు లోక్ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో నాయకులు దోనిపాటి ఆంజనేయులు, తాళ్ల రవి, దోనిపాటి అశోక చక్రవర్తి, పండు రాజేష్, పోతురాజు రమేష్ తదితరులు ఉన్నారు.

కార్యకర్త కుటుంబానికి మంత్రి సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

కష్టంలో ఉన్న కార్యకర్త కుటుంబానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ. 20 వేలు సాయం గురువారం అందజేశారు. పట్టణంలోని జల్లిపేటకు చెందిన పార్టీ కార్యకర్త తొగరు శ్రీనివాస్ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ఈ విషయాన్ని కార్యకర్తల ద్వారా తెలుసుకున్న మంత్రి సుభాష్ శ్రీనివాస్‌ను పార్టీ కార్యాలయానికి పిలిపించి పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలను ఎన్నడూ విస్మరించబోమన్నారు. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వెంటనే రూ. 20 వేలు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు, మురళి, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

గ్రామాభివృద్ధికి తోడ్పడాలి

ప్రజాశక్తి -కరప

గ్రామాభివద్ధికి ప్రజలందరూ తోడ్పడాలని డిఎల్‌డిఒ వాసుదేవరావు కోరారు. కొంగోడులో స్వమిత్వపై గురువారం గ్రామసభ నిర్వహించారు. ఎంపిడిఒ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఎల్‌డిఒ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వమిత్వ సర్వే, హౌస్ టాక్స్, తడి-పొడి చెత్తలను వేరుగా చేయాలన్నారు. పంచాయతీకి ప్రతి ఒక్కరు సకాలంలో పనులు చెల్లించాలని, తద్వారా గ్రామాభివృద్ధికి మేలు కలుగుతుందని తెలిపారు.

గ్రామ కమిటీని సన్మానించిన ఎంఎల్‌సి తోట

వైసిపి గ్రామ కమిటీ నియామకం

ప్రజాశక్తి - మండపేట

ద్వారపూడి గ్రామంలో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో గురువారం వైసిపి గ్రామ కమిటీ నియామకం జరిగింది. గ్రామ పార్టీఅధ్యక్షునిగా యరగతపు విజయ్ కుమార్ ను నియమించారు. ఉపాధ్యక్షులు సత్తి సత్తిబాబు, కొమరపు సంజీవ, ప్రధాన కార్యదర్శులుగా నామాల పెద్ద వెంకన్న, చింతలపూడి ఈశ్వరుడు, తలాడి గౌరీ నాయుడు, తాండ సత్తిబాబు, మహమ్మద్ అమీర్, బడుగు రాజు, కార్యదర్శుల గా యాతం వీరభద్ర రావు, సుబ్బరాజు , కొత్త వీరభద్ర రావు, గుర్రాని శ్రీను, కెవి.రమణ, పైడిమల్ల గౌతమ్, పుట్టపూడి సత్తిబాబు గా నియమితులయ్యారు. బిసి సెల్ అధ్యక్షునిగా జరాదరుడు, ఎస్‌సి సెల్ అధ్యక్షులుగా తిర్రి వరప్రసాద్, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులుగా పలివెల సుబ్బారావు, గ్రామ విద్యార్థి విభాగం అధ్యక్షులుగా మామిడి అజయ్‌కుమార్, రైతు విభాగం అధ్యక్షులుగా లక్ష్మీ బంగారు రాజు, మహిళా విభాగం అధ్యక్షురాలిగా గుర్రాని ఉమాదేవి, గ్రామ యువజన విభాగ అధ్యక్షుడు గా నామాల దుర్గాప్రసాద్ నియమితులైనట్లు తెలిపారు. వీరు తోట త్రిమూర్తులు నాయకత్వంలో వైసిపి బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

పాల్గొన్న వినాయక విగ్రహం దాతలు, హెచ్‌ఎం తదితరులు

హైస్కూల్లో వినాయక విగ్రహం ఆవిష్కరణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామంలోని జడ్‌పి ఉన్నత పాఠశాలలో తెలగాని తిలక్, సుజాత దంపతులు రూ.40 వేలతో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రులు మాట వింటూ క్రమశిక్షణతో పెరగాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు పేరిచర్ల రాజశేఖర్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు దాతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దాతలను పాఠశాల సిబ్బంది శాలువా, మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ అరవ విస్సు, ఆని శ్రీనివాస్, చామర్తి మూర్తి, కోడిప్రసాద్, ఉమ, ధనలక్ష్మి, ఎస్‌ఎంసి ఛైర్మన్ కోన నాగజ్యోతి, మాజీ హెచ్‌ఎం కోట కృష్ణమూర్తి. సభ్యులు లక్ష్మి, జమీలా,డి రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌బి కార్యాలయంలో సిబ్బంది కొరత



సీనియర్ అసిస్టెంట్ కుర్చీలో పనిచేస్తున్న డిఇ సూర్యనారాయణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

రహదారి భవనాల శాఖ కార్యాలయంలో సిబ్బంది లేక పోలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని అధికారులు తెలియజేస్తున్నారు. నియోజకవర్గంలోని రహదారి భవనాల శాఖ కార్యాలయానికి ఒక డివిజనల్ ఇంజినీర్, ఒక ఎఇ మాత్రమే పనిచేస్తున్నారు. ఎంతో కీలకమైన రహదారుల శాఖకు ద్రాక్షారామం సెక్షన్ సంబంధించిన ఎఇ, మండపేట సెక్షన్ సంబంధించిన ఎఇలు లేకపోవడంతో పని భారం ఎక్కువైంది. దీని తోడు రామచంద్రపుర లోని డిఇ కార్యాలయంలో ఉండాల్సిన సీనియర్ అసిస్టెంట్ పోస్ట్ కూడా భర్తీ కాకపోవడంతో కార్యాలయం పనులు కొంటుపడుతున్నాయి. దీంతో రామచంద్రాపురం డిఇ టివిఆర్.సూర్యనారాయణ సీనియర్ అసిస్టెంట్ సీట్ లో కూర్చుని కంప్యూటర్ వర్క్‌ను చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సిబ్బంది కొరతతో మొత్తం నియోజకవర్గంలో రోడ్లను పరిశీలి ంచడం, కొంత పని భారం పెరుగుతుందని ఆయన వివరించారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని తుపాను దాటికి పలు రోడ్లు పాడయ్యాయని వాటిలో రావులపాలెం - యానాం ఏటిగట్టు రోడ్డు పూర్తిగా పాడైయుందన్నారు. దీంతోపాటుగా మండపేట కపిలేశ్వరం రోడ్డు, ఎర్ర పోతవరం యానం రోడ్డు పాడేయని వీటికి ఎస్టిమేట్లు తయారుచేసి పంపించామన్నారు. ఏటిగట్టు రోడ్డుకు రూ.10 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశామని దీంతోపాటు మిగిలిన రోడ్ల మరమ్మతులకు మరో రూ.6 కోట్లు అవసరమవుతాయని వీటన్నిటికీ తయారుచేసి పంపించాలని నిధులు మంజూరు కావాల్సి ఉందని డి ఈ టీవీఎస్ సూర్య నారాయణ ప్రజాశక్తికి వివరించారు.

రామచంద్రపురం లోని ఆర్ అండ్ బి డివిజన్ కార్యాలయం

పదవిని బాధ్యతగా నిర్వర్తించాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

పదవి అలంకారం కాదని దాన్ని బాధ్యతగా నిర్వర్తించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో గురువారం మండల, క్లస్టర్, యూనిట్, డివిజన్, బూత్ కమిటీల లో నియమించిన నాయకుల చేత ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. అంతకు ముందు వెల్ల బ్రిడ్జి నుంచి మంత్రి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం టిడిపి జెండాను మంత్రి సుభాష్ ఆవిష్కరించారు. రామచంద్రపురం టిడిపి పట్టణ అధ్యక్షులుగా ఉండవల్లి రామ శివ సత్యనారాయణ(శివ,) రూరల్ మండల అధ్యక్షులుగా కొత్తపల్లి శ్రీనుబాబు, కాజు లూరు మండల అధ్యక్షులుగా చవ్వాకుల నారాయణ మూర్తి, (డాక్టర్ బాబు) కె.గంగవరం మండల అధ్యక్షులుగా మేడిశెట్టి రవికుమార్‌లతో పాటు, క్లస్టర్,యూనిట్, బూత్ కమిటీలు, గ్రామ కమిటీలు, వార్డు కమిటీలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలికులు కాకినాడ రామారావు, ఎఎంసి ఛైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, బిసి సెల్ రాష్ట్ర నాయకులు పెంకే సాంబశివరావు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ, స్వచ్చాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సలాది రమేష్, పార్లమెంట్ కోఆర్డినేటర్ పలివెల ప్రకాష్, నియోజకవర్గం లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాయకుల చేత ప్రమాణస్వీకారం చేయిస్తున్న మంత్రి సుభాష్

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌ఎ ఆనందరావు

టిడిపి కమిటీల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురంలో మెట్ల రమణబాబు స్వగృహం వద్ద అమలాపురం పట్టణ టిడిపి కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ ఆనందరావు మాట్లాడుతూ బాధ్యతతో అందరూ సమిష్టిగా పని చేసి టిడిపి ని మరింత బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, నియోజకవర్గ పరిశీలకులు పెచ్చెట్టి బాబు, అమలాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, అమలాపురం పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు శెట్టిబత్తుల దిన్నబాబు, పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, కర్రి రామస్వామి, అశెట్టి ఆదిబాబు, బొర్రా వెంకటేశ్వరరావు, నల్లా స్వామి, బాస్కర్ల రామకష్ణ, నల్లా మల్లిబాబు, అబ్బిరెడ్డి చంటి, పలివెల శ్రీనివాస్, మాకిరెడ్డి పూర్ణిమ, ెతదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి నిధుల కోసం వినతి

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలో ఎస్‌టియు నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆ సంఘ నేతలు ఆధ్వర్యంలో గురువారం ఎంపిడిఒ ఎ.రాజుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌టియు మండల అధ్యక్షుడు సలాది శ్రీనివాస్, కార్యదర్శి దుర్గాప్రసాద్, జిల్లా నేతలు చక్రవర్తి మూర్తి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగు లాభసాటి

ప్రజాశక్తి - జగ్గంపేట

చిరు ధాన్యాల సాగు లాభసాటి అని పెద్దాపురం శిక్షణ కేంద్రం ఎడిఎ మాలకొండయ్య, జగ్గంపేట సహాయ సంచాలకులు జి.శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని మర్రిపాకలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు చిరు ధాన్యాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజల ఆహార అలవాట్లకు తగ్గట్టు రాగులు వంటి చిరు ధాన్యాలు సాగు చేయాలన్నారు. రాగులు ఎకరాకు 10 క్వింటాళ్లు వరకు దిగుబడి వస్తుందని, మద్దత్తు ధర క్వింటాకు రూ.4900 ఉందన్నారు. రైతులు గమనించి రాగులు సాగు చేయాలని కోరారు. అనంతరం ఇంద్రావతి రకం విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం, జగ్గంపేట వ్యవసాయ అధికారులు సంజీవ్, నరసింహం, సర్పంచ్ జగతం ఆనందరావు, ఎంపిటిసి పైలా శివ రామకృష్ణ, క్షేత్రస్థాయి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఎస్ఐ నరేష్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న సభ్యులు

ఎస్ఐను కలిసిన ఆదర్శ ఆటో యూనియన్

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడ, ఆలమూరు సెంటర్ల కు చెందిన సంయుక్త ఆదర్శ ఆటో యూనియన్ నూతన కార్యవర్గం గురువారం ఎన్నిక కావడంతో వారంతా స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ జి.నరేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడు యాళ్ళ ఏడుకొండలు, ఉపాధ్యక్షుడు ముసిరి గోవిందరాజు, కార్యదర్శి కొండపల్లి సత్తిబాబు, జాయింట్ సెక్రెటరీ బొక్క లక్ష్మీనారాయణ కోశాధికారి పొన్నాడ లక్ష్మీ నారాయణ ఉన్నారు. అలాగే గౌరవ పెద్దలుగా కూర్మా సత్యనారాయణ, పసుపులేటి రాంబాబు, మార్గాని సెందిల్ కుమార్, కొప్పిశెట్టి శ్రీనివాస్, నెల్లి చిన్న, లంక శేఖర్‌బాబు, గేదెల శ్రీను ఉన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎస్ఐ నరేష్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే రహదారి నిబంధనల ప్రకారం వాహనాలను జాగ్రత్తగా నడుపుకుంటూ నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.

వన సమారాధన నిర్వహణ అభినందనీయం

ప్రజాశక్తి -రావులపాలెం

పాల్గొన్న నాయకులు, 'ఉప్పలపాటి' వంశీకులు

ఉప్పలపాటి జానకి యమ్మ వారి పేరుతో కార్తీక వనసమారాధన నిర్వహించడం అభినందనీయమని ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు తనయుడు, యువజన నాయకులు బండారు సంజీవ్, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం మండలపరిధి పొడగట్లపల్లి ఉప్పలపాటి జానకియమ్మ అన్నదాన సత్రంలో ఛైర్మన్ గోపిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్తీక వనసమారాధన నిర్వహించారు. ఉప్పలపాటి జానకియమ్మ 5వతరం వారసులు ఉప్పలపాటి దయానందరాజు,దాట్ల వెంకటగోపాల కృష్ణంరాజు, దాట్ల సుభద్రాదేవి, ఆకుల రామకృష్ణ, బండారు సంజీవ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా పూజలు నిర్వహించారు. అనంతరం దాత పేరుతో 4వేల పైబడి ప్రజలకు సమారాధన నిర్వహించారు. ఓరియంటల్ ఉన్నతపాఠశాల 6నుండి పదవ తరగతి మెరిట్ విద్యార్థులు 18 మందికి రూ.27వేలు నగదు బహుమతులు అందచేశారు.200 అనాథలకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే 75 మంది పదవతరగతి విద్యార్థులకు రూ.6వేలు విలువైన స్టడీ మెటీరియల్ అందచేసారు. కార్యక్రమంలో జిల్లా తెలు యువత అధ్యక్షుడు చిలువూరి సతీష్ రాజు, సొసైటీ అధ్యక్షుడు అల్లూరి రామకృష్ణంరాజు, మైగాపుల గురయ్యానాయుడు, ఎగ్జిక్యూటివ్ అధికారి మీసాల రాధాకృష్ణ, దేవస్థానం ఛైర్మన్ కోళ్ల గోపాలరావు, ఎస్ఎంసి ఛైర్మన్ జాలాది సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి బలోపేతానికి కృషి

ప్రజాశక్తి - అమలాపురం

వైసిపి బలోపేతానికి కృషి చేస్తానని పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా (పార్లమెంటరీ) నియమితులైన వంటెద్దు వెంకన్ననాయుడు అన్నారు. వైసిపి రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అమలాపురం నియోజకవర్గానికి చెందిన వంటెద్దు వెంకన్న నాయుడు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా (పార్లమెంటరీ) నియమితులయ్యారు. పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి అధికారిక ఉత్తర్వులు వచ్చినట్లు ఆయన గురువారం ఒక ప్రకట నలో తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను అభినందించారు.

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ
H.M.O.P. No. 27/2025
Between:
కాకరపల్లి నాగలక్ష్మి -పిటీషనర్
మరియు
కాకరపల్లి సతీష్‌కుమార్ -రెస్పాండెంటు
టు:
కాకరపల్లి సతీష్‌కుమార్, S/o. అర్జున్, 26 సం॥లు, ప్రైవేటు ఉద్యోగి, R/o. డో.నెం. 1-29, సింగంపల్లి, రంగంపేట మండలం, కాకినాడ జిల్లా.
పై నెంబరు కేసులో పిటీషనరు తన భార్య అయిన మీపై విడాకులు కోరుతూ పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు కేసులో శ్రీ కోర్టు వారి ద్వారా మీకు సమన్లు పంపించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 24-11-2025వ తేదీన వాయిదా వేసియున్నారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 నిమిషములకు పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కడియాల వి.వి.యస్.యన్.మూర్తి
ఎ.భవాని, బి.రాంబాబు
కె.హిమబిందు, అడ్వకేట్స్, కాకినాడ
సెల్: 9949394515

UMA EDUCATIONAL & TECHNICAL SOCIETY
COLLEGE OF SPECIAL EDUCATION
(Recognized by RCI, New Delhi, Affiliated by Adikavi Nannaya University)
Uma Manovikas Nagar, Vakalapudi, KAKINADA - 533 005.
Ph.No. 0884-3560844, 94912 20349, 94401 19828
ADMISSION INTO B.ED.SE(ID) "B" CATEGORY & "A" CATEGORY SPOT SEATS
Applications are invited from the eligible candidates for B.Ed. Special Education (ID) Course under Management Quota & Spot Admission for the year 2025 - 26.
College Status : Non-Minority
Intake : 30
College Vacancy Position
Category A Left over Seats (Spot) : 3 + 1 (EWS)
Category B Management Quota : 7
Eligibility : Bachelor Degree or P.G with 50% Marks for OC, 40% Marks for BC, SC, ST with or without Ed.Cet - 2025.
Photo Copies : SSC, Intermediate Marks, Degree or PG Marks Lists, O.D.s, Study Certificates and Caste Certificates, TC should be submitted to the college office by Personally between **10.00 A.M. to 4.00 P.M. on or before 15-11-2025.**
- S.P. Reddy, Executive Director and Correspondent

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), వారి కోర్టులో
O.S.No. 173/2023
Between :
చిట్టూరి నాగశ్వేత, రిప్రజెంటెడ్ బై జి.పి. హోల్డర్ చిట్టూరి విశ్వనాథస్వామి ...వాది
మరియు
దొమ్మేటి దుర్గారావు ...ప్రతివాది
ప్రతివాది:
దొమ్మేటి దుర్గారావు, S/o. వెంకటేశ్వరరావు, వయస్సు 36 సం॥లు, షాపు నెం.1, డోర్.నెం.69-5-15/ఎ, గైగోలుపాడు, రమణయ్యపేట, కాకినాడ - 533005.
పై నెంబర్ దావాలో మీరు ప్రతివాది అయి ఉన్నారు. సదరు దావాలో శ్రీ కోర్టువారు మీకు ఎన్నిమార్లు సమన్లు పంపినా మీరు తీసుకొనక కాలయావన చేయుచున్నందున మీకు శ్రీ కోర్టువారి ఆర్డర్ ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది. సదరు దావాలో మీరు **ది. 17-11-2025 వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీకు సదరు దావాలో ఏమైనా అభ్యంతరములు ఉన్నచో తెలియచేయవలెను. లేనిచో మీ పరోక్షమున సదరు దావాను శ్రీ కోర్టువారు తీర్మానించుదురని తెలియచేయడమైనది.
ముత్తా వెంకన్న, అడ్వకేట్
కాకినాడ,సెల్: 9063829474

మహారాజశ్రీ తుని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం. 194/2025
బిట్వీన్ :
వాది : సరస్వతి రాజాబాబు
మరియు:
ప్రతివాది : సమయమంతుల స్వప్న, భర్త: పెద శ్రీను, డోరు నెం. 7-15-44, ఇసకలపేట, తుని, తుని మండలం, కాకినాడ జిల్లా.
పై నెంబరు దావా యందు శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారంగా ప్రతివాదికి అనేక పర్యాయములు కోర్టు ద్వారాను మరియు పోస్టల్ ద్వారాను సమన్లు పంపియున్నప్పటికీన్నీ, తీసుకొనకుండా తప్పించుకొనుచున్నందున **ది. 28-11-2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ముందు వకీలు గారి ద్వారా గాని మీరు స్వయముగా గాని హాజరు కాగలరు. రాని యెడల మీ పై పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
శ్రీ కోర్టు వారి అనుమతితో
ఎ. విజయలక్ష్మి
అడ్వకేట్, దివాణం వీధి, తుని
తుని సెల్: 9010374668
తే:13-11-2025

మహారాజశ్రీ తుని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెం. 202/2025
బిట్వీన్ :
వాది : వాడపర్తి సుబ్బారావు
మరియు:
ప్రతివాది : సమయమంతుల స్వప్న, భర్త: పెద శ్రీను, డోరు నెం. 7-15-44, ఇసకలపేట, తుని, తుని మండలం, కాకినాడ జిల్లా.
పై నెంబరు దావా యందు శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారంగా ప్రతివాదికి అనేక పర్యాయములు కోర్టు ద్వారాను మరియు పోస్టల్ ద్వారాను సమన్లు పంపియున్నప్పటికీన్నీ, తీసుకొనకుండా తప్పించుకొనుచున్నందున **ది. 21-11-2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ముందు వకీలు గారి ద్వారా గాని మీరు స్వయముగా గాని హాజరు కాగలరు. రాని యెడల మీ పై పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
శ్రీ కోర్టు వారి అనుమతితో
ఎ. విజయలక్ష్మి
అడ్వకేట్, దివాణం వీధి, తుని
తుని సెల్: 9010374668
తే:13-11-2025

బిటి రోడ్డు నిర్మాణంపై ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి - అమలాపురం

ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన నిధులతో అల్లవరం మండలం బోడసకుర్రు నుంచి బెండమూర్లంక వరకు నిర్మించిన బిటి రోడ్డు ఉపయోగం గురించి పిఎం స్కీం ప్రారంభించి 20 సంవత్సరాలు అయిన సందర్భంగా ప్రజాభిప్రాయం సేకరించామని ప్రాజెక్ట్ డిఇ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అన్యం రాంబాబు తెలిపారు. ఈ రోడ్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ద్వారా నిర్మించారన్నారు. ఇఇ పులి రామకృష్ణారెడ్డి ఈ రోడ్డు ఫిషర్ మెన్ కమ్యూనిటీ కి లంక గ్రామాల్లో వరద సమయం లో చక్కని పరిష్కారం మార్గం అని తెలిపారు. సర్పంచ్ లు రొక్కాల విజయలక్ష్మి, తోట శ్రీదేవి టిడిపి నాయకులు బ్రిడ్జినిర్మాణం ఊహిం చలేదన్నారు. ఈ సందర్భంగా డిఇ, ఇఇలను సన్మానించారు. ఈ రోడ్డు గోడి గురుకుల పాఠశాల పిల్లలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నదని, ఈ రోడ్డు ద్వారా పశ్చిమ గోదావరి జిల్లాకు కూడా వెళ్లేందుకు దగ్గరగా ఉన్నదని, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ వారు ఎంతో నాణ్యమైన రోడ్డు నిర్మించారని పలువురు కొనియాడారు.

జొన్నాడలో గ్రామసభ

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడ ఎంపిపి పాఠశాలలో స్కూల్ ఎడ్యుకేషన్ సామాజిక తనిఖీ గ్రామ సభ గురువారం నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీకి సర్పంచ్ కట్టా శ్రీనివాసరావు, ఎంఇఒ-2 ఎన్.రాజు, ఎస్‌ఎంసి ఛైర్మన్ వి.నాగరాజు, గ్రామ పెద్దలు హాజరయ్యారు. భోజనాల వసతులు, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, క్లాస్ రూమ్స్ వాటి పరిశుభ్రత, లైబ్రరీ, ల్యాబ్స్, వాష్ రూమ్స్ లో నీటి సరఫరా, వాటర్ ప్లాంట్ క్లీనింగ్, స్కూలుకు సంబంధించి స్టాక్ రిజిస్టర్, విద్యార్థుల భద్రత, ఎస్‌ఎంసి కమిటీ తల్లిదండ్రుల సలహాలు, సూచనలతో సామాజిక తనిఖీ నిర్వహించారు.

CHANGE OF NAME
I, **SIDAGAM VEERA VENKATA RAMANA** (new Name), S/o. (Late) Rajarao, resident of D.No.6-45, Basivireddypeta, G.Mamidada, Pedapudi Mandal, Kakinada District - 533 344, Andhra Pradesh. I have changed my name from **SIDAGAM VENKATA RAMANA** alias **VEERA VENKATA RAMANA** (old Name) to **SIDAGAM VEERA VENKATA RAMANA** (new Name). This is for all future purposes.

పేరు మార్పు
నేను, జనిపెల్ల సత్యనారాయణ, S/o. సూర్యారావు, డో.నెం.4-105/14, శ్రీనివాస నగర్, వాకలపూడి, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా - 533 005, ఆంధ్రప్రదేశ్, నా యొక్క కుమార్తె **జనిపెల్ల బున్ని** (పాత పేరు)ను **జనిపెల్లి శృతి వనిత** (కొత్త పేరు)గా మార్పుకున్నాము. కావున నా కుమార్తె పేరును అన్ని ప్రయోజనాల నిమిత్తం **జనిపెల్లి శృతి వనిత** (కొత్త పేరు)గా పిలుస్తారు.

పాస్‌పోర్టు పోయినది
తూర్పుగోదావరి జిల్లా, దేవరపల్లి మండలం, రామన్నపాలెం గ్రామ కాపురస్తులైన మంచిలి వెంకన్న, S/o. వీరస్వామి అను నాకు పాస్‌పోర్టు నెంబరు **B 8138956** కలదు. నేను మా ఇంటి దగ్గర నుండి ఆటోలో జిరాక్స్ నిమిత్తం దేవరపల్లి వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈ అడ్రసుకు, ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు.
మంచిలి వెంకన్న
S/o. వీరస్వామి
రామన్నపాలెం, దేవరపల్లి మండలం
తూర్పుగోదావరి జిల్లా, పిన్: 534313
సెల్: 9346840025, 9490651162

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 49/2022 in O.S. 290/2018
Between:
కర్రి మెహర్ శాంతి, W/o. రాజశేఖరరెడ్డి, డో.నెం. 7-19, అర్తమూరు, మండపేట మండలం, కోనసీమ జిల్లా. ...DHr
మరియు
To:
వంక వెంకట్రావు, S/o. సత్యనారాయణ, డో.నెం. 28-2-34, మఠం వీధి, మండపేట (మండలం), కోనసీమ జిల్లా. ...JDr
వేలం నోటీసు
పై నెంబరు E.P., DHr/వాది మీపై E.P. షెడ్యూల్ ఆస్తి యొక్క విక్రయమునకు గాను మనవి చేసుకునియున్నారు. గనుక విక్రయ ప్రకటన యొక్క షరతులను నిర్ణయించుటకు గాను మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినప్పటికి మీరు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. సదరు E.P. ది. 21-11-2025వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు **ది. 21-11-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** సదరు కోర్టు నందు హాజరై మీ వాదనను దాఖలు చేసుకోవలెను. అట్లు కాని యెడల మీ పరోక్షమందు సదరు E.P. తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
శ్రీమతి కె.వి.సత్యవాణి, అడ్వకేటు
రామచంద్రపురం రామచంద్రపురం
ది.12-11-2025 సెల్: 9392756767

IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, KAKINADA
A.S. No.146 / 2025
Between:
I.Teppala Appa Rao (Died) and 4 Others (Amended as per orders in I.A.No.1795/2023 in O.S.No.740/2018 dt.12-01-2024) ...Appellants
and
Teppala Nagamani and 2 others ...Respondents
Respondents:
1) Teppala Nagamani, W/o Late Srinivas, aged 44 years, Housewife, R/o D.No.62-4-1, J.Ramaraopeta, Jagannaickpur, Kakinada, KJCJ
2) Teppala Hemanth, S/o Late Srinivas, aged 19 years, Student, R/o D.No.62-4-1, J.Ramaraopeta, Jagannaickpur, Kakinada KJCJ
3) Teppala Sahitya, D/o. Late Srinivas, aged 14 years, Student, R/o D.No.62-4-1, J.Ramaraopeta, Jagannaickpur, Kakinada KJCJ (Respondent No.3 is being minor rep by their natural Mother 1st Respondent) i.e.,Teppala Nagamani
I am instructed by Hon'ble III Additional District Judge, Kakinada in the above matter the Respondents i.e., Tappala Nagamani, Tappala Hemanth and Teppala Sahitya being minor rep by her Natural Mother Teppala Nagamani did not choose to receive the Appeal Summons to contest the above mentioned Appeal. The Hon'ble III Addl. District Judge, Kakinada directed the Appellants to give Paper Publication to the Respondents to inform them to appear before this Hon'ble Court on **18-11-2025** at **10.30** AM either by engaging Advocate or personally appear before this Hon'ble Court to contest the matter. Otherwise the above mentioned Appeal i.e., A .S.No. 146/2025 will be heard and necessary will be passed according to Law.
H.VISWANATH, Advocate
G4, Sri Lalitha Heights, #8-23-2, Jammalamadakavari Street, Gandhinagar, Kakinada, Cell: 9866302686

వేలం ప్రకటన
మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: కాకినాడ
E.P.No.208/2023 in O.S.No.1082/2021
Between:
వెంట్రాప్రగడ వెంకట సత్య గంగాధరరావు...DHr
మరియు
భూర్తి నాగరత్నం ..JDr
పై నెంబరు ఎగ్జిక్యూషన్ పిటిషన్‌లో DHr తన డిక్రీ బాకీని రాబట్టుకొనుటకు గాను JDr తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది.21-11-2025 తేదీన ఉదయం గం 10.30 ని॥లకు బహిరంగ వేలం వేయుటకు శ్రీ కోర్టువారు ఉత్తర్వు అయినది. సదరు వేలంపాటలో పాడుకొనదలచినవారు వేలపు షరతులకు లోబడి పాడుకొనవచ్చును. వివరములకు పై శ్రీకోర్టువారి ఆఫీసు నందు గాని, DHr అడ్వకేటు గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవచ్చును.
షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ సబ్ రిజిష్ట్రారువారి కార్యాలయ పరిధిలో చేరిన, కరప మండలం, నడకుదురు గ్రామ పంచాయితీ పరిధిలో చేరిన, నడకుదురు గ్రామ తాలూకు సర్వే నెం.97లో దాఖలా 230 చ॥గజాల స్థలంలో గల 192.3 చ॥గజాల నివేశన స్థలము అందు డో.నెం.2-218/6 గల బంగాళా పెంకుటి ఇంటికి కొలతలు, హద్దులు వివరము: తూర్పు: ఉ.28.0 అం.లు లేక 8.5 మీ.లు - సందు మార్గం, పడమర: ఉ.28.0 అం.లు లేక 8.5 మీ.లు - లింగం త్రిమూర్తులు గారి స్థలం, దక్షిణం: ఉ.74.0 అం.లు లేక 22.5 మీ.లు - సందు మార్గం, ఉత్తరం: ఉ.74.0 అం.లు లేక 22.5 మీ.లు - సందు మార్గం. సదరు హద్దుల మధ్యస్థమైన 230 చ॥గజాల స్థలము అందు అసెస్‌మెంట్ నెం.299, డో.నెం.2-218/6 గల బంగాళా పెంకుటి యిల్లు సమస్త యీజిమెంటు హక్కులతో సహా.
DHr Value: Rs.10,00,000/-
Amin's Value: Rs.35,00,000/-, JDr Value: Not given
పప్పు పాపిరెడ్డి, అడ్వకేట్
డో.నెం.31-1-27, రంగయ్యనాయుడు వీధి సూర్యనారాయణపురం, కాకినాడ, సెల్: 9182605678

వేలం ప్రకటన
మహారాజశ్రీ రామహేంద్రవరం 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 2 of 2023
O.S. No. 392 of 2016
Between:
బొల్లు అనే కోమలి నాగ రాజ్యలక్ష్మి, భర్త: రామకృష్ణ, వయస్సు 35, ఇంటి నంబరు: 8-152, కొంతమూరు గ్రామం, రాజమహేంద్రవరం రూరల్. ...D.Hr
AND
1. కర్రి సత్యనారాయణ, తండ్రి: తాతబ్బాయి, వయస్సు 56, ఉద్యోగి, ఇంటి నంబరు: 3-23, 3వ వార్డు, గోకవరం.
2. కర్రి శివకుమార్, తండ్రి: సత్యనారాయణ, వయస్సు 32, ఇంటి నంబరు: 3-23, 3వ వార్డు, గోకవరం. ...J.Drs
పై నంబరు Execution గ్రంథంలో డిక్రీ హోల్డర్ తన డిక్రీ బాకీ నిమిత్తం Judgement Debtors యొక్క షెడ్యూల్ ఆస్తిని వేలం వేసి డిక్రీ బాకీ రాబట్టుటకు గాను శ్రీ కోర్టు వారు **ది. 27-11-2025వ తేదీ వాయిదా వేసియున్నారు.** కావున సదరు వేలంలో పాడుకొనదలచినవారు పై కోర్టులో DHr గార్ని గాని, పై కోర్టు వారిని గాని సంప్రదించవలెను.
వేలం తేదీ: 27-11-2025
షెడ్యూలు
తూర్పుగోదావరి జిల్లా, కోరుకొండ సబ్ రిజిష్ట్రి, గోకవరం మండలం, గోకవరం గ్రామం, 3వ వార్డు, ఎస్.నెం. 273, టెర్రస్ బిల్డింగ్ డో.నెం. 3-73 in an extent of 294 sq.yards = 246.96 sq.meters కు హద్దులు
తూర్పు: రాజ వీధి - 63'. **దక్షిణం:** సైట్ ఆఫ్ వాకాద రాముడు - 42'. **పడమర:** ల్యాండ్ ఆఫ్ రేవడ అక్కయ్యమ్మ - 63'. **ఉత్తరం:** సైట్ ఆఫ్ తాళ్లూర్ సుధాకర్ - 42'.
DHR విలువ: రూ. 8,00,000/-
అమీనా విలువ: రూ. 30,00,000/-
మార్కెట్ విలువ రూ. 9,82,000/-
JDR విలువ : ఇవ్వలేదు
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
ఎస్. కుమార్, అడ్వకేట్
రాజమండ్రి శ్యామలానగర్
ది.13-11-2025 రాజమండ్రి

ప్రకటన
నాక్లయింటు అయిన తూర్పుగోదావరి జిల్లా, రామచంద్రరావుపేట, డోనెం.18-10-6/2, రాజమహేంద్రవరం కాపురస్తులు అయిన **వేమూలరి వీరబ్రహ్మంగారి భార్య వేమూలరి రామలక్ష్మి** గారు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియ జేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి తూగోజిల్లా, శ్రీరామ్‌నగర్, L.B. శాస్త్రిరోడ్డు, డోనెం. 16-2-2/1 ప్రస్తుత డోనెం.16-3-3/1 వార్డ్‌నెం.41, శ్రీరామ్ నగర్ రాజమండ్రి కాపురస్తులయిన **కోమలి(లేటు) రామస్వామి (రాము) గారి భార్య కోమలి రాజేశ్వరి వీరి కుమారుడు కుమార్తె 2. కోమలి లోకేష్, 3. కోమలి భాగ్యలక్ష్మి, వారి ఆస్తి దస్తావేజు నెం. 3924/2016 ది.2-04-2016 SRO రాజమండ్రి** లోగల ఆస్తి వారిది అయి ఉన్నదని అందువలన మా క్లయింటు క్రయ అగ్రిమెంటు వ్రాయించుకొని యున్నారు. కావునా ఈక్రింది షెడ్యూల్ ఆస్తిపై ఎవరికైనా అప్పులుగాని వారసత్వహక్కులు గాని కోర్టు డిక్రీలు గాని క్రయ అగ్రిమెంట్లు గాని బ్యాంక్ లోన్లు గాని ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యెడల **15 రోజులలో** ఈక్రింది తెలియపర్చిన నాక్లయింటుకు గాని నా కాంటాక్ట్ కు తెలియపర్చవలసినదిగా కోరుచున్నాను. 15 రోజుల తరువాత వచ్చు ఎటువంటి అభ్యంతరములు నాక్లయింటును బైండ్ చేయవని మరియు నాక్లయింటు నిర్నిమిత్తంగా రిజిస్ట్రేషన్ కొనుగోలు చేయుదురని తెలియజేయడమైనది.
షెడ్యూలు:- తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం జిల్లా రిజిస్ట్రారువారి ఆఫీసులో చేరిన, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పోరేషన్ చేరిన, రాజమహేంద్రవరం, 10వ వార్డు(ప్రస్తుత వార్డు నెం.41) శ్రీరామ్‌నగర్ లో గల టి.యస్.నెం. 30పార్టు దాఖలా డోర్ నెం. 16-3-3/1 & 16-3-3/2వ గల ఆస్తిలో ఉత్తరంవైపు ప్రస్తుత భుక్తపరంగా ఏకప్రదేశం గల చ॥గు 162-50లు స్థలంలో గల డోర్ నెం. 16-3-3/1వ గల రేకుల పెంకుట్లు పైకప్పు గల మేడయిల్లు, స్థలము వగైరాలకు కొలతలు హద్దులు **:- తూర్పు :** ఉ.22-6 లు ఈ ఆస్తి తాలూకు ప్రహరీగోడ ఆపైన చేరి యతరుల బిల్డింగ్, **దక్షిణం :** ఉ.65-0 లు I.T.U వారి ఆఫీసు **పడమర :** ఉ.22-6 లు రోడ్డు **ఉత్తరం:** ఉ.65-00 T.N.T.U.C. వారి బిల్డింగ్ యీ హద్దుల మధ్య చ॥గు 162.50లు చ.మీ.135.86 గు స్థలముమున్నూ అందలి తలుపుల దర్వాజులున్నూ, కిటికీలు, అలమర్లు వగైరా పైకప్పుతోవున్న మేడ యిల్లు వగైరా యావత్తు ఇజమెంట్ హక్కులతో సహా నాక్లయింట్ సెల్ నెం.9347122869
ఎ.ఏడుకొండలు,
అడ్వకేట్,ఆర్యాపురం,
రాజమహేంద్రవరం
సెల్.9849446976